
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 07-11-2025 సంపుటి : 1 సంచిక : 64 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar




ఏపీలో 120 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో

## ఏసీబీ సోదాలు


- ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు చేపట్టింది
- అవినీతి ఆరోపణల నేపథ్యంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దాడులు

అమరావతి: ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు చేపట్టింది. 120 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, విజయనగరం జిల్లాలోని భోగాపురం,

2

తెలుగు రాష్ట్రాల్లోని దేవాలయాలలో..

## కార్తీక శోభ



- తెలుగు రాష్ట్రాల్లోని దేవాలయాలు కార్తీక శోభతో కళకళలాడుతున్నాయి
- ఈ పవిత్రమైన రోజున ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి
- గోదావరిలో కార్తీక స్నానం ఆచరించి, పవిత్రంగా దీపాలు వదిలారు
- పుష్కర్ ఘాట్‌లో ఉన్న కోటి లింగాల ఘాట్లు శివనామస్మరణతో మార్మోగాయి

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని దేవాలయాలు కార్తీక శోభతో కళకళలాడుతున్నాయి. ఈ పవిత్రమైన రోజున ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు నదుల్లో పుణ్యస్నానాలు



ఏపీలో మొంథా తుపాను పంటనష్టం నమోదుకు

## గడువు పొడిగింపు

రాష్ట్రంలో ఈ-క్రాప్ నమోదు వందశాతం జరిగింది

- తుపాను ప్రభావంతో నష్టపోయిన
- ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం
- ఈ-క్రాప్ నమోదు చేయలేదని జగన్‌రెడ్డి
- పచ్చి అబద్ధాలు చెబుతున్నారు
- ఆయనకు నచ్చిన ప్రాంతానికి వస్తే.. నేనూ వస్తాను..
- ఈ-క్రాప్ నమోదు అయిందో లేదో చూపిస్తా..
- అచ్చెన్నాయుడు సవాల్


శ్రీకాకుళం: మొంథా తుపాను పంటనష్టం నమోదుకు గడువు మరో రెండు రోజులు పొడిగించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. "రాష్ట్రంలో ఈ-క్రాప్ నమోదు వందశాతం జరిగింది. తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం. ఈ-క్రాప్ నమోదు చేయలేదని జగన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఆయనకు నచ్చిన ప్రాంతానికి వస్తే.. నేనూ వస్తాను. ఈ-క్రాప్ నమోదు అయిందో లేదో చూపిస్తా" అని అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. శ్రీకాకుళం జిల్లా సమీక్ష మండలి సమావేశంలో అచ్చెన్నాయుడుతో పాటు పాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రోజన్ బాంబ్ పేల్చిన రాహుల్..

# ఈసీ కౌంటర్..!!

హైడ్రోజన్ బాంబ్ పేరిట ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు

- వాటికి ఎన్నికల సంఘం నుంచి కౌంటర్ వచ్చింది
- గత ఏడాది హరియాణాలో ఎన్నికలు జరిగాయి...
- వాటికి ముందు హస్తం పార్టీ నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదు
- రాహుల్ గాంధీ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ
- సమర్థిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా..?
- హరియాణాలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ జాబితాపై
- కాంగ్రెస్ ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు...
- పోలింగ్ స్టేషన్లలో కాంగ్రెస్ పోలింగ్ ఏజెంట్లు ఏం చేస్తున్నారు



హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని బుధవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. హైడ్రోజన్ బాంబ్ పేరిట ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వాటికి ఎన్నికల సంఘం నుంచి కౌంటర్ వచ్చింది. గత ఏడాది హరియాణాలో ఎన్నికలు జరిగాయని, వాటికి ముందు హస్తం పార్టీ నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదని చెప్పారు. "రాహుల్ గాంధీ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సమర్థిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా..? హరియాణాలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ జాబితాపై కాంగ్రెస్ ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తంచేయలేదు. పోలింగ్ స్టేషన్లలో కాంగ్రెస్ పోలింగ్ ఏజెంట్లు ఏం చేస్తున్నారు" అని ప్రశ్నించింది.

## తాము జగన్‌కు చెక్ పెట్టబోతున్నాం..!!

- కూటమి బలం మరింత పెరుగుతోంది.. జగన్ బలం తగ్గుతోంది
- మద్యం కేసుల్లో అనేక మంది వైకాపా నేతలు ఇరుక్కున్నారన్నారు
- ఇటీవల జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపా బలం బాగా తగ్గిపోయింది
- ఆయనకు అధోగతి తప్పదని.. ప్రజలే ఛీకొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయి...
- పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపాను ప్రజలు తరిమికొట్టారు



- 'కేంద్రం ఎంపిక చేసిన ఆరు రాష్ట్రాల్లో మనం కూడా ఉన్నాం..
- పూర్వోదయ పథకం కింద మన రాష్ట్ర ప్రాజెక్టులకు కూడా నిధులు వస్తాయి
- మిగతా రాష్ట్రాల కంటే మనకే ఎక్కువ టిడ్కో ఇళ్లు మంజూరు చేస్తున్నారు
- జీఎస్టీ-2 ద్వారా ప్రజలకు అనేక లాభాలు కలుగుతున్నాయి
- సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయింది : ఆదినారాయణ రెడ్డి

2

విజయవాడ: కూటమి బలం క్రమంగా మరింత పెరుగుతోందని.. జగన్ బలం తగ్గుతోందని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం

భారత రాష్ట్ర సమితిని కేసీఆర్ భాజపాకు...

# తాకట్టు పెట్టారు..!!

జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనార్టీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు తమ మద్దతు ఉంటుంది : పాస్టర్లు

- జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోంది..
- కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదు..
- ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదు
- భాజపా, గులాబీ పార్టీల మధ్య ఒప్పందం లేకుంటే ఎందుకు అనుమతివ్వరు?
- భాజపాలో ఆ పార్టీ విలీనం అయ్యే పరిస్థితి ఉంది..
- ఈ విషయంపై గతంలోనే కవిత చెప్పారు : సీఎం రేవంత్ రెడ్డి

2లో



హైదరాబాద్: జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనార్టీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు బుధవారం సీఎంను కలిశారు. తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై సీఎం సానుకూలంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు తమ మద్దతు ఉంటుందని పాస్టర్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "భారత రాష్ట్ర సమితిని కేసీఆర్ భాజపాకు తాకట్టుపెట్టారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోంది. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదు. ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదు. భాజపా, గులాబీ పార్టీల మధ్య ఒప్పందం లేకుంటే ఎందుకు అనుమతివ్వరు? భాజపాలో ఆ పార్టీ విలీనం అయ్యే పరిస్థితి ఉంది. ఈ విషయంపై గతంలోనే

తిరుమల దేవదేవుడి పవిత్రతను పెంచాలనేది

## బోర్డు నిర్ణయం..!!

తిరుమల లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచాం

- గతంతో పోలిస్తే తిరుమల అన్నప్రసాదాల్లో మార్పులు వచ్చాయి
- భక్తులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన పదార్థాలతో రుచికరమైన భోజనం
- తిరుమలలో రోజూ 1.5లక్షల నుంచి 2లక్షల మంది భక్తులు అన్న ప్రసాదాలు
- ప్రసాదాలు పది రోజులైనా నిల్వ ఉంటున్నాయని భక్తులు చెబుతున్నారు
- తిరుమలలోని కాటేజీలకు సొంతపేర్లు తొలగించి దేవుడి పేర్లు పెట్టాలని నిర్ణయించాం
- స్విమ్స్ ఆధునీకరణకు మాజీ ఐఏఎస్ ఐవీ సుబ్బారావు అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేశాం
- కమిటీ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటాం : తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

హైదరాబాద్: తిరుమల దేవదేవుడి పవిత్రతను పెంచాలనేది బోర్డు నిర్ణయమని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. "గతంతో పోలిస్తే తిరుమల అన్నప్రసాదాల్లో మార్పులు వచ్చాయి. భక్తులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన పదార్థాలతో రుచికరమైన భోజనం అందిస్తున్నాం. తిరుమలలో రోజూ 1.5లక్షల నుంచి 2లక్షల మంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. లడ్డూ ప్రసాదంలో కూడా చాలా మార్పులు వచ్చాయి. ప్రసాదాలు పది రోజులైనా నిల్వ ఉంటున్నాయని భక్తులు చెబుతున్నారు. తిరుపతి స్థానికులకు నెలకోసారి తొలి మంగళవారం 3వేల మందికి దర్శనం కల్పిస్తున్నాం. తిరుమలలోని కాటేజ్‌లకు గతంలో సొంత పేర్లు పెట్టుకున్నారు. సొంతపేర్లు తొలగించి



దేవుడి పేర్లు పెట్టాలని నిర్ణయించాం. స్విమ్స్ ఆధునీకరణకు మాజీ ఐఏఎస్ ఐవీ సుబ్బారావు అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేశాం. కమిటీ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటాం. తిరుపతిలోని పొడవైన వారధి శ్రీనివాస సేతు పేరు మార్చాం" అని బీఆర్ నాయుడు వివరించారు.

# రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన ఎన్నికల సంఘం..

## ఓటర్ల జాబితాపై స్పష్టత ఇచ్చిన ఈసీ!

**కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల దొంగతనం అంశాన్ని లేవనెత్తారు.**




**బుధవారం (నవంబర్ 5) ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల సమయంలో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాహుల్ ఆరోపణలకు సంబంధించి ఎన్నికల సంఘం ముఖ్యమైన సమాచారాన్ని అందించింది.**

కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల దొంగతనం అంశాన్ని లేవనెత్తారు. బుధవారం (నవంబర్ 5) ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల సమయంలో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాహుల్ ఆరోపణలకు సంబంధించి ఎన్నికల సంఘం ముఖ్యమైన సమాచారాన్ని అందించింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎటువంటి అప్పీళ్లు దాఖలు చేయలేదని ఈసీ వర్గాలు సూచిస్తున్నాయి. రాహుల్‌కు ఏవైనా ఆందోళనలు ఉంటే, ఆ సమయంలో ఆయన తన అభిప్రాయాలను తెలియజేయగలిగే వారని ఎన్నికల సంఘం పేర్కొంది. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ప్రస్తుతం హైకోర్టులో 22 ఎన్నికల పిటిషన్లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. నిబంధనల ప్రకారం, ఓటర్ల జాబితాలో లేదా ఎన్నికల్లో వ్యత్యాసం ఉందని ఏ పార్టీ అభ్యర్థి అయినా విశ్వసిస్తే అప్పీల్ దాఖలు చేయవచ్చు. కానీ కాంగ్రెస్ పార్టీ ఒక్క అప్పీల్ కూడా దాఖలు చేయలేదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. నిబంధనల ప్రకారం, ఎన్నికల ఫలితాలతో ఒక అభ్యర్థికి సమస్య ఉంటే, వారు హైకోర్టును ఆశ్రయించవచ్చు. హర్యానా ఎన్నికలకు సంబంధించిన ఇరవై రెండు అప్పీళ్లు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నికల కమిషన్ ఈ విషయాన్ని ప్రశ్నించింది. పోలింగ్ కేంద్రాలలో కాంగ్రెస్ పోలింగ్ ఏజెంట్లు ఏమి చేస్తున్నారని అడిగింది. ఒక ఓటరు ఇప్పటికే ఓటు వేసి ఉంటే లేదా పోలింగ్ ఏజెంట్‌కు ఓటరు గుర్తింపుపై సందేహాలు ఉంటే, వారు అభ్యంతరం దాఖలు చేసి ఉండాలని ఎన్నికల సంఘం తెలిపింది. నకిలీ ఓటర్ల సమస్యపై ఎన్నికల సంఘం కూడా స్పందించింది. " బహుళ పేర్లను నివారించడానికి సవరణ సమయంలో కాంగ్రెస్ BLA ఎందుకు ఎటువంటి వాదనలు లేదా అభ్యంతరాలను లేవనెత్తలేదు? వీరు నకిలీ ఓటర్లు అయినప్పటికీ, వారు BJPకి ఓటు వేశారని ఎలా చెప్పగలం?" అని ఎన్నికల కమిషన్ ప్రశ్నించింది.

**జనరల్-జెడ్ ను రెచ్చగొట్టడానికి ప్రయత్నం: బీజేపీ**

ఇదిలావుంటే, రాహుల్ ఆరోపణలపై బీజేపీ కూడా ఘాటుగా స్పందించింది. తన సొంత వైఫల్యాలను దాచుకోవడానికి రాహుల్ గాంధీ మీడియాను ఉద్దేశించి ప్రసంగించారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఆయన హైడ్రోజన్ బాంబు ఎప్పుడూ పేలదు. రాహుల్ గాంధీ అర్థంలేని మాటలు మాట్లాడతారు. రాహుల్ ఇలాంటి ఆరోపణల ద్వారా జనరల్-జెడ్ ను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత సెషన్‌లో తాను ఒక మహిళ పేరును తన టీ-షర్టుపై ముద్రించుకుని తిరిగానని, ఆ తర్వాత ఆమె అతన్ని విపరీతంగా తిట్టిందని కిరణ్ రిజిజు గుర్తు చేశారు. బీహార్‌లో రెండు రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి. కాబట్టి తాను హర్యానా గురించి కథలు వింటున్నానని ఆయన అన్నారు. బీహార్‌లో ఏమీ మిగలకపోవడంతో, హర్యానా గురించి నకిలీ కథనంతో దృష్టిని మళ్లిస్తున్నారని కిరణ్ రిజిజు ధ్వజమెత్తారు.

### భారత రాష్ట్ర సమితిని కేసీఆర్ భాజపాకు తాకట్టు పెట్టారు..!!

**(మొదటిపేజి తరువాయి)** కవిత చెప్పారు. ఆ రెండు పార్టీల కుమ్మక్కుకు జూబ్లీహిల్స్‌ను ప్రయోగశాలగా మార్చారు" అని సీఎం విమర్శలు చేశారు.

### ఏపీలో 120 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో

## ఏసీబీ సోదాలు

**(మొదటిపేజి తరువాయి)** సత్యసాయి జిల్లాలోని చిలమత్తూరు, పల్నాడు జిల్లా నరసరావుపేట తదితర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. అవినీతి ఆరోపణల నేపథ్యంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది.

### తెలుగు రాష్ట్రాల్లోని దేవాలయాలలో కార్తీక శోభ

**(మొదటిపేజి తరువాయి)** ఆచరించి, తమ ఇష్టదైవాలను దర్శించుకుంటున్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలోని గోదావరి నది ఒడ్డున ఉన్న పుష్కర్ ఘాట్‌కు వేల సంఖ్యలో భక్తులు పోటెత్తారు. గోదావరిలో కార్తీక స్నానం ఆచరించి, పవిత్రంగా దీపాలు వదిలారు. పుష్కర్ ఘాట్, దాని పక్కనే ఉన్న కోటి లింగాల ఘాట్లు శివనామస్మరణతో మార్మోగాయి. ఘాట్ సమీపంలోని శివాలయాలలో శివుడికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు.

### తాము జగన్‌కు చెక్ పెట్టబోతున్నాం..!!

**(మొదటిపేజి తరువాయి)** కేసుల్లో అనేక మంది వైకాపా నేతలు ఇరుక్కున్నారన్నారు. ఇటీవల జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపా బలం బాగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. తాము జగన్‌కు చెక్ పెట్టబోతున్నామన్నారు. ఆయనకు అధోగతి తప్పదని.. ప్రజలే ఛీకొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని విమర్శించారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపాను ప్రజలు తరిమికొట్టారని చెప్పారు. "కేంద్రం ఎంపిక చేసిన ఆరు రాష్ట్రాల్లో మనం కూడా ఉన్నాం. పూర్వోదయ పథకం కింద మన రాష్ట్ర ప్రాజెక్టులకు కూడా నిధులు వస్తాయి. దీని కింద రూ.65 వేల కోట్లు కేటాయిస్తారు. రాష్ట్రానికి 4 విమానాశ్రయాలు.. సాగరమాల కింద 4 పోర్టులు వస్తున్నాయి. మిగతా రాష్ట్రాల కంటే మనకే ఎక్కువ టిడ్కో ఇళ్లు మంజూరు చేస్తున్నారు. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయింది. జీఎస్టీ-2 ద్వారా ప్రజలకు అనేక లాభాలు కలుగుతున్నాయి" అని ఆదినారాయణ రెడ్డి అన్నారు

### ఛత్తీస్‌గఢ్ - తెలంగాణ సరిహద్దుల్లో...

## భారీ ఎన్‌కౌంటర్!

**ఛత్తీస్‌గడ్‌లో మరోసారి తూటాలు పేలాయి. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు, మావోయిస్టుకు మధ్య జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందినట్టు తెలుస్తోంది. అయితే మావోయిస్టుల మృతిపై భద్రతా బలగాలు మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.**

చత్తీస్‌గడ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలో బుధవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు




జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. బీజాపూర్ జిల్లాలోని అన్నారం-మరిమల అడవుల్లో మావోయిస్టు కదలికలు ఉన్నట్టు సమాచారంతో భద్రతా బలగాలు బుధవారం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ విషయం తెలసుకున్న మావోలు భద్రతా బలగాలను చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు మావోయిస్టులపై ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సుమారు ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం. అలాగే ఘటనా స్థలంలో భారీ ఆయుధ సమాగ్రీని భద్రతా బలగాలు స్వాదీనం చేసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని తెలుస్తోంది. అయితే అధికారులు మాత్రం ఈ ఎన్‌కౌంటర్ గురించి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# బరువు తగ్గి స్లిమ్‌గా ఉండాలని లెమన్ టీ తాగుతున్నారా..?

**లెమన్ టీ.. ప్రస్తుత రోజుల్లో ఎక్కువగా పాపులర్ అయింది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వాళ్లు ఎక్కువగా ఈ లెమన్ టీ తాగుతుంటారు. ఇందులో అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. అందుకే దీన్ని తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. కానీ, లెమన్ టీ కూడా కొందరికీ హానీ చేస్తుందని తెలిస్తే షాక్ అవుతారు. అవును, లెమన్ టీ అందరికీ సరిపడదు.. కొందరు ఈ టీకి తప్పనిసరిగా దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎలాంటి ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు లెమన్ టీకి దూరంగా ఉండాలో తప్పక తెలుసుకోవాలి..**







నిమ్మకాయలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి కూడా అధికంగా ఉంటుంది. పంటి నొప్పి సమస్యలు ఉన్నవారు లెమన్ టీ తాగకూడదు. తాగితే పంటి ఎనామిల్ పాడవుతుంది. దంతాల నష్టానికి దారి తీస్తుంది. లెమన్ టీ తాగిన తర్వాత పళ్ళు తీవ్రమైన నొప్పి, సున్నితత్వం సమస్యను కలిగిస్తుంది. పుల్లటి ఆహారం పడనివాళ్లు లెమన్ టీ తాగకూడదు. తాగితే ఒంట్లో చాలా సమస్యలొస్తాయి. అసిడిటీ సమస్య ఉన్నవాళ్లు లెమన్ టీ తాగకూడదు. తాగితే కడుపులో అసిడిటీ ఇంకా ఎక్కువ అవుతుంది. ఒంటి నొప్పులు, తలనొప్పి ఉన్నవాళ్లు లెమన్ టీ తాగకూడదు. అది తలనొప్పిని ఇంకా పెంచుతుంది. నిమ్మకాయ మూత్రం ద్వారా కాల్షియంని బయటకి పంపిస్తుంది. దీన్ని టీలో కలుపుకుని దాగినప్పుడు శరీరం గ్రహించలేని అల్యూమినియంని టీ గ్రహించేలా శరీరాన్ని ప్రేరేపిస్తుంది. ఇవి శరీరంలో యాసిడ్ స్థాయిలని పెంచుతాయి. ఇది నేరుగా ఎముకల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. షుగర్, బీపీ లాంటి సమస్యలకు మందులు వేసుకుంటే లెమన్ టీ తాగొద్దు. తాగితే చాలా అనారోగ్య సమస్యలు వస్తాయి. శరీరంలో ఆమ్ల స్థాయి పెరగడం వల్ల జీవక్రియ ప్రభావితం చేస్తుంది. శరీరంలోని నీటి స్థాయిలో అసమతుల్యత ఏర్పడుతుంది. వివిధ ఆరోగ్య సమస్యలకి దారి తీస్తుంది. లెమన్ టీ తాగిన తర్వాత తలనొప్పి కూడా రావచ్చు.

నిమ్మకాయ సహజంగానే ఆమ్లత్వం కలిగి ఉంటుంది. టీ కూడా అదే విధంగా ఆమ్లంగా ఉంటుంది. రెండు ఆమ్ల పదార్థాలు కలిస్తే అది మరింత ప్రభావవంతంగా మారుతుంది. అధిక ఆమ్ల కంటెంట్ ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. లెమన్ టీ అధిక మొత్తంలో తీసుకుంటే పళ్ల మీద ఉండే ఏనామిల్ కోల్పోతారు. దంతాలు కూడా సెన్సిటివ్ గా మారతాయి. గుండెల్లో మంట, జీర్ణ అసౌకర్యానికి కారణమవుతుంది.

నిమ్మకాయ సహజంగానే ఆమ్లత్వం కలిగి ఉంటుంది. టీ కూడా అదే విధంగా ఆమ్లంగా ఉంటుంది. రెండు ఆమ్ల పదార్థాలు కలిస్తే అది మరింత ప్రభావవంతంగా మారుతుంది. అధిక ఆమ్ల కంటెంట్ ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. లెమన్ టీ అధిక మొత్తంలో తీసుకుంటే పళ్ల మీద ఉండే ఏనామిల్ కోల్పోతారు. దంతాలు కూడా సెన్సిటివ్ గా మారతాయి. గుండెల్లో మంట, జీర్ణ అసౌకర్యానికి కారణమవుతుంది.

## తెలుగు రాష్ట్రాలకు రెయిన్ అలర్ట్


తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో 900 మీటర్ల ఎత్తులో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం దీనికి ప్రధాన



కారణం. ఈ వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లోని తొమ్మిది జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ముఖ్యంగా కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, తిరుపతి జిల్లాల్లో ఈ వర్షాల ప్రభావం అధికంగా ఉంటుంది. ఈ జిల్లాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

### పీఎం నరేంద్ర మోదీని కలవనున్న భారత మహిళల క్రికెట్ జట్టు..

**భారత మహిళల క్రికెట్ జట్టు ఈ రోజు పీఎం నరేంద్ర మోదీని ఢిల్లీలో కలిశారు. ఈ క్రమంలో భారత మహిళల క్రికెట్ జట్టును అభినందించిన ప్రధాని.. ఈ విజయం భవిష్యత్ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందంటూ కొనియాడారు. అనంతరం మహిళా క్రికెటర్లను మోదీ సన్మానించారు.**



చరిత్రలో తొలిసారిగా ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌ను గెలిచి దేశానికి గర్వకారణంగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బుధవారం సాయంత్రం 6 గంటలకు కలవనున్నారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన 'నారీ శక్తి'ని ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించిన సంగతి తెలిసిందే.

**ఢిల్లీలో ఘన సన్మానం..** ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో దక్షిణాఫ్రికాపై అద్భుత విజయం సాధించి, కప్‌ను కైవసం చేసుకున్న అనంతరం, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు నేడు ఢిల్లీకి చేరుకుంది ఈమేరకు ప్రపంచకప్ విజేతలను ప్రధానమంత్రి కార్యాలయం అధికారికంగా ఆహ్వానించింది. ప్రధాని మోదీ స్వయంగా క్రీడాకారిణులతో ముచ్చటించి, వారిని ఘనంగా సత్కరించనున్నారు. భారత జట్టు విజయం సాధించిన క్రమంలో ప్రధాని మోదీ ట్వీట్ చేస్తూ, "ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచకప్ 2025 ఫైనల్స్‌లో భారత జట్టు అద్భుతమైన విజయం సాధించింది. టోర్నమెంట్ అంతటా క్రీడాకారిణులు చూపించిన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, అసాధారణమైన సమన్వయం దేశానికి గర్వకారణం" అని కొనియాడారు.

### మల్టీప్లెక్స్‌ల్లో పాప్‌కార్న్, కూల్ డ్రింక్స్ ధరలపై సుప్రీంకోర్టు సీరియస్..

**కీలక ఆదేశాలు జారీ..!**

**ఈ రోజుల్లో, సినిమా హాళ్లలో సినిమాలు చూడటం అంటే వినోదం కంటే డబ్బు ఖర్చు చేయడమే ఎక్కువైంది. మీరు మల్టీప్లెక్స్‌కి వెళితే, టికెట్‌తో పాటు పాప్‌కార్న్, కూల్ డ్రింక్‌ల కోసం వేల రూపాయలు ఖర్చు చేయవచ్చు. ఒక బౌల్ పాప్‌కార్న్ ధర రూ. 300 నుండి 700 రూపాయలు, ఒక కూల్ డ్రింక్ ధర 400 రూపాయలు, ఒక బాటిల్ వాటర్ 100 రూపాయలు. తత్ఫలితంగా, సినిమా ఆనందం సగానికి తగ్గిపోతుంది.**




ఈ రోజుల్లో, సినిమా హాళ్లలో సినిమాలు చూడటం అంటే వినోదం కంటే డబ్బు ఖర్చు చేయడమే ఎక్కువైంది. మీరు మల్టీప్లెక్స్‌కి వెళితే, టికెట్‌తో పాటు పాప్‌కార్న్, కూల్ డ్రింక్‌ల కోసం వేల రూపాయలు ఖర్చు చేయవచ్చు. ఒక బౌల్ పాప్‌కార్న్ ధర రూ. 300 నుండి 700 రూపాయలు, ఒక కూల్ డ్రింక్ ధర 400 రూపాయలు, ఒక బాటిల్ వాటర్ 100 రూపాయలు. తత్ఫలితంగా, సినిమా ఆనందం సగానికి తగ్గిపోతుంది. ఇప్పుడు, సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. మల్టీప్లెక్స్‌లలో పెరుగుతున్న ధరలపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ధరలు ఇలాగే పెరుగుతూ ఉంటే, ప్రేక్షకులు సినిమా హాళ్లకు దూరంగా ఉంటారని, థియేటర్లు ఖాళీగా ఉండాల్సి వస్తుందని పేర్కొంది. జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారణ సందర్భంగా థియేటర్లు వాటర్ బాటిల్‌ను రూ. 100కి, కాఫీని రూ. 700కి అమ్మడం అనుమతించకూడదని స్పష్టంగా పేర్కొంది. కర్ణాటక ప్రభుత్వం సినిమా టిక్కెట్ల ధరలను రూ. 200కి పరిమితం చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటీషన్‌ను కోర్టు విచారిస్తోంది. సినిమా చూడటానికి ప్రజలకు అందుబాటులో ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంది. సినిమా థియేటర్లకు వచ్చేవారి సంఖ్య ఇప్పటికే తగ్గింది. ప్రజలు వచ్చి ఆనందించేలా దీన్ని కొంచెం సహేతుకంగా చేయండి, లేకుంటే థియేటర్లు ఖాళీగా ఉంటాయని జస్టిస్ విక్రమ్ నాథ్ వ్యాఖ్యానించారు. సినిమాలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి సినిమా టిక్కెట్ల ధరలను నియంత్రించాలని కర్ణాటక ప్రభుత్వం ఇటీవల ఒక ఉత్తర్వు జారీ చేసింది. అయితే, మల్టీప్లెక్స్ యజమానులు ఈ ఉత్తర్వును కోర్టులో సవాలు చేశారు. హైకోర్టు కూడా టికెట్ పరిమితులను తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే మల్టీప్లెక్స్‌లు ప్రతి టికెట్ రికార్డులను నిర్వహించాలని, రీఫండ్ సందర్భంలో కొనుగోలుదారులకు తిరిగి చెల్లించాలని షరతు విధించింది. మల్టీప్లెక్స్ అసోసియేషన్ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదిస్తూ, ప్రభుత్వం ధరలను నిర్దేశించలేమని వాదించారు. ఒక హెూటల్ రూ. 1,000 కు కాఫీని అమ్మడాన్ని సుప్రీంకోర్టు అంగీకరించలేదు. వినోదం సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండాలని, దానిని విలాసవంతమైనదిగా తగ్గించకూడదని పేర్కొంది.

# ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మండల ప్రకటిస్తే ఉద్యమం..



**మాడుగుల ప్రజలకి చేరువ ప్రతినిధి**

ప్రజాభిప్రాయం లేకుండా మండలాలు ఏర్పాటు చేసే సహించేది లేదంటూ గిరిజన సంఘాలు మండిపడుతున్నాయి.ఇటీవల కాలంలో పత్రికలలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పెదబయలు మండాలన్ని రెండు మండలాలుగా విభజిస్తూ గౌమంగి మండల కేంద్రంగా ప్రతిపాదనలు చేస్తున్నట్టు పత్రికల్లో కథనాలు ప్రత్యర్థం అవుతున్నాయని, ఇది పూర్తీగా ప్రజాభిప్రాయానికి విరుద్ధంఅని తప్పుడు ప్రకటనలు మానుకోవాలనీ, ఒకవేళ మండలాలు విభజిస్తే పెదబయలు , జి మాడుగుల రెండు మండలాల సరిహద్దు లో గల 10 పంచాయతీలకు కేంద్ర బిందువుగా అయినా మద్ధిగరువుకు మండలము ఎర్పాటు చెయ్యాలని 10 పంచాయితీల తీర్మానం చెయ్యటం జరిగింది, ఈ తీర్మానాలు మండల రెవెన్యూ, డివిజన్ లెవెలోనే ఉండగా రెవెన్యూ శాఖ వాళ్ళు ఇది పూర్తీగా పరిశీలించకుండా ప్రభుత్వానికి నివేదిక ఎలా ఇస్తారని గిరిజన సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నాయి, మావోహిస్టు ప్రభావిత ప్రాంతంగా ముద్రిచబడి, అభివృద్ధి కీ దూరంగా ఉన్నా 10 పంచాయతీలకు అనుకూలమైన మద్ధిగరువు మండలంగా ప్రకటించి అభివృద్ధి చెయ్యాలనీ ప్రజలా తీర్మానాలు చెయ్యటం జరిగింది, ఎటువంటి ప్రజాభిప్రాయం లేని గోమంగి నీ సబబు కాదు, సరైనటువంటి ప్రజాభిప్రాయం లేకుండా రెవెన్యూ శాఖ వాళ్ళు నివేదిక సమర్పిస్తే సహించేది లేదు భారీ ఎత్తున ఉద్యమిస్థాం, పంచాయితీల అభివృద్ది కోసం చేస్తున్నా ఈ పోరాటంలో ఎవరైనా నాయకులు స్వాలాభం కోసం కొమ్ము కాస్తే ప్రజలు త్రివంగా ప్రతి గటిస్తారు, రాజకీయా మనుగడ లేకుండా చేస్తామని హెచ్చరిస్తున్నామనీ, నాయకులకు ఒకటి చెప్పదలుసుకున్నాము, ప్రజాభిప్రాయం మూలంగానే మండల ఏర్పాటు చెయ్యాలి తప్పా, రాజకీయ ప్రలోబలతో మీ సొంత ప్రయోజనాల కోసం ఉండకూడదు వ్యక్తి స్వలాభం కోసం కన్న ప్రజల సంక్షేమమే ముఖ్యమని గమనించాలి, మేము ఇచ్చిన తీర్మానాలు మరియు దరఖాస్తులను రాజకీయ నాయకుల కొమ్ము కాస్తూ పక్కదారి పట్టిస్తే సంబధిత అధికారులపై శాఖాపరమైన చర్యలకై ఉన్నత అధికారుల దృష్టికి పిర్యాదు చేస్తాము, ప్రజల నిర్ణయాలను అనుగుణంగానే మద్దిగరువు మండలం ఏర్పాటు చేసి మద్దిగరువు ప్రాంత అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# బెల్ట్ షాపులు జోరు అధికారులు పట్టించుకోరు





**చోడవరం ప్రజలకు చేరువ ప్రతినిధి**

అనకాపల్లి జిల్లాలోని చోడవరం మండల పరిసర గ్రామాల్లో వాడవాడలా మద్యం బెల్టుషాపులు కొనసాగుతున్నాయి. కూటమి నాయకులు, ఎక్సైజ్ అధికారుల అండ దండలతో మద్యం గొలుసు దుకాణాలు జోరు ఎక్కువైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాప్ లో లేకుండా చేస్తామని కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసినప్పటికీ గ్రామాల్లో వాడవాడల్లో పుట్టగొడుగుల్లా మద్యం బెల్ట్ షాపులు వెలిశాయి. మద్యం షాపులకు సమయపాలన ఉన్నప్పటికీ బెల్ట్ షాపులకు సమయపాలన లేకపోవడంతో బెల్ట్ షాపుల వద్ద మందుబాబులు మద్యం సేవించి విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారు. ఒక్కో మద్యం సీసాపై 50 రూపాయలు అదనంగా వేసి బెల్ట్ షాపులు విక్రయాలు చేస్తున్నప్పటికీ అధికారులు కానీ పోలీసులు సైతం స్పందించకపోవడం విచారకరం. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు జోరుగా విక్రయిస్తున్న విషయం కూటమి నాయకులకు సచివాలయ సిబ్బందికి తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడంతో వీరి ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయని ఆరోపణలు లేకపోలేదు.పాత్రికేయులు ఎవరైనా ఎక్సైజ్ సిబ్బందికి ఫోన్ చేస్తే దాడులు చేస్తున్నారే కానీ వారికి తెలిసినప్పటికీ స్పందించడం లేదని విమర్శలు లేకపోలేదు. కొన్నిచోట్ల ఎక్స్చేంజ్ అధికారులు బెల్ట్ షాపులపై పదేపదే సార్లు దాడులు చేస్తున్నారని బెల్ట్ షాప్ నిర్వాహకులు చెబుతున్నారు.మేము గ్రామ పెద్దల సమక్షంలో బెల్ట్ షాప్ ఒకటికి సుమారు మూడు లక్షల నుండి ఆరు లక్షల వరకు పాటల పాడుకున్నామనీ, ఇది కూడా గ్రామ సర్పంచి వార్డ్ నెంబర్ల, గ్రామ పెద్దలు సమక్షంలో కూటమి నాయకులు సమక్షంలో పాటలు పాడుకుని నిర్వహిస్తున్నప్పటికీ తమపై దాడులు చేస్తున్నారని కొంతమంది ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. లక్షలాది రూపాయలు గ్రామానికి కట్టుబడి కట్టి విక్రయాలు చేస్తుంటే ఎక్సైజ్ వారు దాడులు చేయడం భాగం కాదని నిర్వాహకులు చెబుతున్నప్పటికీ ఈ గ్రామానికి ఆదాయం వస్తుందని కూటమి నేతలు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు బెల్ట్ షాప్ లో ఏర్పాటు చేయించారని నిర్వాహకులు చెబుతున్నారు. రాత్రి పది తర్వాత వైన్ షాప్ పక్కనే తెల్లవారులు అమ్ముతూ ఉంటారు. ఆ షాపులు అధికారులు కనిపించవా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన షాపులను పట్టించుకోకుండా గ్రామాల్లో లక్షలాది రూపాయలు చెల్లించి వేలంపాట ద్వారాబెల్ట్ షాపులు దక్కించుకొని నిర్వహిస్తుంటే తమపై పడని వారు ఫిర్యాదు చేస్తే దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని బెల్ట్ షాపు నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి దాడులు చేస్తే అన్ని షాపులపై దాడులు చేయలే కానీ తమకు అనుకూలంగా ఉన్న షాపులను విడిచిపెట్టి గ్రామాల్లో ఉన్న షాపులపై పడడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# ప్రమాదం జరగడం దురదృష్టకరం ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఉలవపాడు ప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.ప్రమాదం జరగటం దురదృష్టకరమని, గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారూ.మహిళలు కోలుకొని ఇంటికి వెళ్లే వరకూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం,ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఉదయం ఉలవపాడు వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, వారు కోలుకునే వరకు అన్ని విధాల అండగా ఉంటామని కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చూసేందుకు వెళ్లి, తిరిగి వస్తున్న క్రమంలో, మహిళలు ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. డ్రైవర్ సహా పదిమంది మహిళలు గాయపడి ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నేతలతో ఒంగోలులోని రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, గాయపడ్డ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితులతో స్వయంగా మాట్లాడి, ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. గాయపడిన వారు ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని అలగాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు కాగా, వారిలో రావినూతల బేబీ ప్రసన్నకు రెండు కాళ్లు, రావినూతల లక్ష్మి కు ఒక కాలు విరిగిపోయింది.అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఇద్దరి కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని, మిగిలిన వారందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారని అన్నారు. జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని, బాధితులు కోలుకొని వారు ఇళ్లకు వెళ్లేంతవరకూ అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. మంత్రివర్యులు నారా లోకేష్ ఈ ప్రమాదం పై స్పందించారని, బాధితులు త్వరగా కోలుకునేలా సరైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా దగ్గరుండి ఆదుకుంటామని చెప్పారు.

# మాలేపాటి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**దగదర్తి ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా సేవలందించిన దివంగత మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను గురువారం ఉదయం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పరామర్శించారు.కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ గారితో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్ , నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి యన్. ఎం.డి. ఫరూక్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , అలాగే జిల్లాకు చెందిన శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.దివంగత మాలేపాటి సుబ్బానాయుడు సేవలను స్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సుబ్బానాయుడు తో తనకు ఉన్న ఆప్యాయ అనుబంధాన్ని స్మరించుకున్నారు.

# ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి







**కనిగిరి : ప్రజలకి చేరువ**

పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మదర్ కేర్ యూనిట్ ను పరిశీలించి, మదర్ కేర్ యూనిట్ లో తల్లి, బిడ్డలకు అందుతున్న సౌకర్యాలు, వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న డయాలసిస్ కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, పనులు నాణ్యతగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పనులపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిధులతో త్వరలో నిర్మించనున్న నూతన పోస్టుమార్టం గది కి సంబంధించి ఆసుపత్రిలో ఏ వైపున ఉండాలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని, వైద్యులు, సిబ్బంది కూడా ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

# మైనర్ డ్రైవింగ్ చేసే పలువురికి కౌన్సిలింగ్




**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

డ్రైవింగ్ చేస్తున్న పలువురు మైనర్లకు కనిగిరి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు.ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్ , కనిగిరి సీఐ షేక్ ఖాజావలి , కనిగిరి ఎస్సై టి శ్రీరాం సిబ్బందితో కనిగిరి టౌన్ లో మైనర్ బాలురయ్యిండి మోటార్ సైకిల్ నడుపుతున్న వారిని , వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. వీరికి చట్ట ప్రకారం జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా వాహన పత్రాలు కలిగి ఉండాలని ఆయన అన్నారు. అంతేకాకుండా వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఆయన వాహనదారులకు సూచనలు తెలియజేశారు.

# మాలేపాటి చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి లోకేష్





**దగదర్తి ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా సేవలందించిన దివంగత మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను గురువారం ఉదయం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పరామర్శించారు.కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ తో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్ , నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి యన్. ఎం.డి. ఫరూక్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , అలాగే జిల్లాకు చెందిన శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.దివంగత మాలేపాటి సుబ్బానాయుడు సేవలను స్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సుబ్బానాయుడు తో తనకు ఉన్న ఆప్యాయ అనుబంధాన్ని స్మరించుకున్నారు.

# కలుషిత నీరు తాగి 8 మంది విద్యార్థులకు కామెర్లతో అస్తవ్యస్త






- తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ముక్కు నరసింహారెడ్డి దంపతులు.
- అవసరమైతే సొంత ఆస్పత్రిలో చికిత్సలు.
- బోర్ ను సీజ్ చేయించిన ఎమ్మెల్యే

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

కలుషిత నీటిని తాగి బడుగులేరు ఎస్సీ కాలనీలో కామెర్లతో 8 మంది విద్యార్థులు అస్వస్థకు గురైన చిన్నారులకు ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కనిగిరి మండలంలోని బడుగులేరు ఎస్సీ కాలనీలో 8 మంది విద్యార్థులు వాంతులు, కడుపునొప్పి, జ్వరంతో ఇబ్బంది పడిన ఘటనపై ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. అనారోగ్యానికి గురైన విద్యార్థులను కనిగిరికి ఆసుపత్రికి తరలించగా, వారిలో 8 మందిని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి వైద్యపరంగా పరిశీలించి వైద్య సేవ అందిస్తున్నారు, ప్రభుత్వాసుపత్రిలో విద్యార్థులను ఎమ్మెల్యే, ఎమ్మెల్యే సతీమణి ప్రముఖ గ్యాస్ట్రో ఎంటిరోలజిస్ట్ ప్రొఫెసర్ డా. ముక్కు కవిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైతే ఎమ్మెల్యే సతీమణి సొంత ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నీటి కలుషితమే విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడానికి కారణమని వైద్యాధికారులు ధ్రువీకరించారు. అనంతరం ఈ సంఘటనపై ఆర్డీవో ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి



బడుగులేరు గ్రామాన్ని సందర్శించి, విద్యార్థులు తాగిన బోరు నీటిని పరిశీలించారు. ఆ బోరును తక్షణం సీజ్ చేసి, చుట్టుపక్కల మురుగు నీరు, చెత్త తొలగించే చర్యలు చేపట్టమని ఆదేశించారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా 15 రోజుల పాటు నిరంతర పర్యవేక్షణ ఉండేలా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, వైద్య సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తాజా కూరగాయలు ఆరోగ్యానికి మేలు

- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి




**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

రైతు బజారులో తాజా కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, డా.కవిత ప్రచారం ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు రైతుల వద్ద నుంచి నేరుగా రైతు బజారుకు వచ్చే కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేశారు.స్థానిక రైతు బజారును ప్రోత్సహించే ఉద్దేశ్యంతో రైతు బజారుకు వచ్చి తాజా కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేయాలని వారు పిలుపునిచ్చారు. రైతు బజారు వలన కూరగాయలు అన్నీ ఒకే చోట లభ్యం కావడం ఎంతో ఉపయోగకరమని తాజా ఆకుకూరలు ఆరోగ్యానికి మేలు కలిగిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, మనోజ్ నాయబ్ రసూల్,నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగ విషయంలో పంచాయతి సెక్రటరీ లు విధిగా పనిచేయాలనీ జడ్పి సీ ఈ ఓ





**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఉద్యోగం చేయు విషయంలో పంచాయతి సెక్రటరీ లు అందరూ విధిగా పనిచేయాలని జిల్లాపరిషత్ సీ ఈ ఓ బి. చిరంజీవి అన్నారు. గురువారం కనిగిరి పట్టణ షాదీఖానలో డివిజన్ స్థాయి అధికారుల రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా చిరంజీవి మాట్లాడుతూ పంచాయతి సెక్రటరీ లు పనివిధానం గురించి సీ ఆర్ పీ లకు తెలియచేయాల్సిన అవసరం వున్నదన్నారు. ముఖ్యంగా చెత్త బండి వస్తుందా లేదా అనే విషయాన్నీ క్రింది స్థాయి సిబ్బందికి సెక్రటరీ లు తెలియచేయాలి. సోమవారం నుండి శు క్రవారం వరకూ ఉదయం 11గంటలలోపు పనులు పూర్తి చేసి జిల్లాకు నివేదిక అందచేయాలి. ఈ విషయంలో మండలాధికారులు సంబంధిత ఉద్యోగులందరిని స్పీడ్ పెంచేలా చేయాల న్నారు. తడి చెత్త పొడి చెత్త నిల్వ లేకుండా చేయాలన్నారు. పాత రికార్డ్స్ సంబంధించి దహనం చేయడం అనేది చట్టరీత్యా నేరం. ఆ విషయంలో గోతి తవ్వి పూడ్చి వేయాలన్నారు. ట్రాక్టర్ ను ప్రైవేట్ వాళ్లకు అప్పగించకూడదన్నారు. ఎప్పటికి ప్రజలతోటి లింక్ అప్ అయిన డిపార్టుమెంటు మండల్ పరిషత్ కార్యాలయం అన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేయాలన్నారు. జీతాలు తీసుకున్నపుడు సక్రమంగా పనిచేయాలని క్లాప్ మిత్ర కొన్ని మండలాల్లో తగ్గ స్థాయిలో వున్నదని ముఖ్యంగా ఎంపీడీఓ లు తగు భాధ్యత తీసుకోవాలన్నారు. సమావేశం లో జిల్లాపరిషత్ అధికారి వెంకటేశ్వర్లు డివిజన్ డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసరెడ్డి ఎంపీడీఓ లు సెక్రటరీ లు ఉద్యోగులు వున్నారు.

# సిబ్బంది అందరికీ కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

- డీఎస్పీ శ్రావణి.

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



పోలీస్ యూనిఫామ్ వేసుకున్న సిబ్బంది అందరికీ కంప్యూటర్ పరిజ్ఞానం తప్పక ఉండాలని అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి సూచించారు. వార్షిక తనిఖీలో బాగంగా చీడికాడ పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించి , కేసుల వివరాలను, రికార్డులను పరిశిలించారు. పోలీస్ స్టేషన్ పని తీరు సక్రమంగానే ఉందని ఎస్ ఐ, సిబ్బందిని అభినందించారు, పెండింగి లో యున్న కేసులు త్వరగా పూర్తి చేయమని ఎస్ ఐకి సూచించారు.గంజాయి రవాణా , గంజాయి నిందితుల కదలిక పై సమాచారం తెలుసు కొని గంజాయి కేసులు నమోదు చేయాలని, అలవాటు పడిన గంజాయి నేరస్తులను గుర్తించి వారి పై పి ఐ టి , ఎన్ డి పి ఎస్ కేసులను నమోదు చేయాలనీ సూచించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకోన్నారు. మండలంలో యున్న మహిళా పోలీస్ లతో మాట్లాడి మహిళా ,మైనర్ బాలికల పట్ల జరుగు తున్న చట్ట వ్యతిరేక చర్యలపై గ్రామాలలో అవగాహన కల్పించమని ,శక్తీ యాప్స్ అదికంగా డౌన్ లోడ్ చేసి శక్తీ వారియర్స్ గ్రూప్స్ ఏర్పాటు చేయమని సూచించారు, ఈ కార్యక్రమంలో కె. కోటపాడు సి ఐ పి.పైడిపు నాయుడు, చీడికాడ ఎస్ఐబి సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# మెంథా తుఫాన్ బాధితులకు రెడ్ క్రాస్ సాయం




- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ కే అనుష

**కందుకూరు.: ప్రజలకి చేరువ**

మోంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఇల్లు దెబ్బతిన్న విప్పగుంట రోడ్డు వ్యవసాయ మార్కెట్ పక్కన నివసిస్తున్న పేదలకు కందుకూరు సబ్ డివిజన్ తరపున వంట సామాగ్రి, టార్పాలిన్ పట్టలు, దోమతెరలు,రగ్గులు ముఖ్య అతిథి మున్సిపల్ కమిషనర్ కే అనూష చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాను కారణంగా ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు రెడ్ క్రాస్ ద్వారా సేవలందించే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.రెడ్ క్రాస్ ద్వారా సేవలందిస్తున్న చన్నా రామాంజనేయులను ఆమె అభినందించారు. డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు చేతుల మీదుగా ఇద్దరికీ వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలోకందుకూరు సబ్ బ్రాంచ్ రెడ్ క్రాస్ చైర్మన్ చన్నా రామాంజనేయులు,డాక్టర్ వైష్ణవి, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, చిలకపాటి మధు, మాధవ, ఆశా వర్కర్లు కరిమున్నిషా తదితరులు పాల్గొన్నారు.

# గుల్లేపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**కే కోటపాడు ప్రజలకు చేరువ ప్రతినిధి**



ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో కె . కోటపాడు మండలం గుల్లేపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో చౌడవాడ పీ.హెచ్. సి వైద్యాధికారి డాక్టర్ బి రామ్ చైతన్య పాల్గొని 98 మందికి వైద్య సేవలు అందించి ఉచిత మందులు పంపిణీ చేశారు. రక్త పరీక్షలు 42 చెయ్యిడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు మాట్లాడుతూ హెచ్ .ఐ.వి. సుఖ వ్యాధులు, టీబీ వ్యాధుల పైన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి స్థితి తెలుసుకొనుటకు రక్త పరీక్షలు చేసుకోవాల్సిందిగా తెలియజేయండ%శీ% జరిగింది. వైద్యాధికారి రామ్ చైతన్య మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులైన మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వ్యాధులు పైన గ్రామస్తులు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం .ఎల్. హెచ్. పి. జి . పావని ఏ.ఎన్.ఎం కె . నాగమణి ఆశ బి . పడితల్లిమ్మ.పడితల్లిమ్మ . అంగన్వాడీ వర్కర్. బి . నాగమణి కార్యకర్తలు క్లస్టర్ లింక్ వర్కర్స్ పి ఉద్దిప, పీ సూర్యానూకమ్మ పాల్గొన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న పూలికుంట్ల గ్రామస్తులు



**వెలిగండ్ల ప్రజలకు చేరువ ప్రతినిధి**

వైసీపీ పార్టీలో ఎండలేక 20 కుటుంబాలు టిడిపి తీర్థం తెచ్చుకున్నాయి. మండలంలోని రాళ్లపల్లి పంచాయతీ పూలి కుంట్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు గురువారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు గ్రాంధసింహారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తీర్థం పుచ్చుకున్న కార్యకర్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసిపి పార్టీలో ఇమడలేక టిడిపిలో చేరినట్లు తెలిపారు. టిడిపి పార్టీ అభివృద్ధికి తమ సాయసక్తుల కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. పార్టీలో ఏ లక్ష్యంతో చేరారో ఆ లక్ష్యాన్ని చేరెందుకు కృషి చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.